## ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన * తేది.18-07-2024*

**రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంకు తరుపునుండి వచ్చిన 64 లక్షల చెక్కును అందించిన ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు**

ప్రమాదవశాత్తు చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంకు అందించే భీమా నగదు 64 లక్షల రూపాయల చెక్కును ఈ రోజు ది.18.07.2024 తేదిన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు యాక్సిస్ బ్యాంకు వారు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి చేతుల మీదుగా చనిపోయిన కానిస్టేబుల్ మారేపోగు మోహన్ రావు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

యాక్సిస్ బ్యాంకు వారు పోలీస్ వారికి ప్రత్యేకంగా వారి బ్యాంకు లో అకౌంట్స్ వున్న పోలీస్ వారు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంభానికి ప్రమాద భీమా కింద 60 లక్షల రూపాయలను మరియు వారి పిల్లల చదువుల నిమిత్తం పిల్లలు ఒకొక్కరికి నాలుగు లక్షల రూపాయల చొప్పున ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరిగింది.

ఈ నేపధ్యంలో ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ లోని సిటీ ఆర్మడ్ రిజర్వు నందు విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.పి.సి. 3359 మారేపోగు మోహన్ రావు ది.28.03.2024వ తేదిన విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినాడు. వారి కుటుంబానికి ప్రమాద భీమా నగదు 60 లక్షల రూపాయలను మరియు వారి కుమారుడి చదువు నిమిత్తం నాలుగు లక్షల రూపాయల చొప్పున 4 లక్షల రూపాయలను మొత్తం 64 లక్షల రూపాయల చెక్కును ది.18.07.2024 తేదిన పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు యాక్సిస్ బ్యాంకు వారు, పోలీస్ కమిషనర్ గారి చేతుల మీదుగా చనిపోయిన కానిస్టేబుల్ మారేపోగు మోహన్ రావు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితోపాటు అడ్మిన్ డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు, ఏ.ఓ. రంగారావు, ఏ.ఆర్.ఏ.సి.పి. కృష్ణం రాజు, యాక్సిస్ బ్యాంకు క్లస్టర్ హెడ్ మురళి, బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్, సి.ఎస్.ఎం. కె.వి. ప్రసన్న కుమార్, బి.ఆర్.ఓ. మహేష్, ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు నాగిని, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.